## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి భార్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నేత సురేందర్

వంగూరు, డిసెంబర్ 6: మండలంలోని పోల్కంపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్త కుంభం గోపి(38)బుధవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతిచెందారు. దీంతో గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నేత, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్ గోపి మృత దేహానికి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి, పార్టీ తరపున రూ.10వేలు ఆర్థి కసాయం అందజేశారు.

## నిరుపేదలను ఆదుకోవడమే ట్రస్ట్ లక్ష్యం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, డిసెంబర్ 6: పేదలను ఆదుకోవడమే రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు లక్ష్యమని కడ్తాల్ జెడ్పీటీసీ, ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని గడ్డమీదితండా గ్రామ పంచాయతీలో వారంక్రి తం చినావత్ పూల్యానాయక్ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ బుధవారం ఉదయం స్థానిక నాయకులతో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాధాకృష్ణ ట్రస్టు తరపున రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రమేశ్, శ్రీను, బన్సీ, గణేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎస్సై బాసట



అన్నారంలో నగదు, బియ్యం ఇస్తున్న ఎస్సై వేణు

పాన్‌గల్, డిసెంబర్ 6: ఇంటి పెద్దదిక్కు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడకూడదని పాన్‌గల్ ఎస్సై వేణు మానవత్వం చాటుకున్నారు. రూ.10 వేలు ఆర్థికసాయం, క్వింటా సన్నబియ్యాన్ని బుధవారం అందజేశారు. మండలంలోని అన్నారం గ్రామస్తుడు గడ్డం బాలపీరు ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. ఇతనికి కుమారుడు, భార్య శారద ఉన్నారు. రెండ్రోజుల కిందట శారద ఆడశిశువుకు జన్మనిచ్చింది. ఈ పరిస్థితిని గమనించి ఎస్సై వేణు స్పందించిన తీరుపై గ్రామస్తులు ఆయ నను అభినందిస్తున్నారు.

## చిన్నారులకు పలకలు పంపిణీ

కల్వకుర్తి, డిసెంబర్ 6: కల్వకుర్తి మండలం ఎలికట్టలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం మన సేవా సమితి ఆధ్వర్యంలో చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కోడేరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న నాయకులు

## మర్రన్న క్యాంటీన్ పరిశీలన



భోజనం వడ్డిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్/ నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబర్ 6: జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎంజేఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మర్రి అన్న క్యాంటిన్' 5 రూపాయల భోజన కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి బుధవారం సందర్శించారు. పలువురికి భోజనం వడ్డించి, వంటకాల గురించి తెలుసుకున్నారు. వారితోపాటే భోజనం చేశారు. భోజన కేంద్రం కొనసాగుతుందని చెప్పారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళి

- జిల్లాలో విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన నాయకులు, ఉపాధ్యాయులు

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరూ కొనసాగించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు ప్రజాస్వామ్య వ్యవస్థ కొనసాగుతున్నదని, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బుధవారం వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

– నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్



వెల్దండలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కల్వకుర్తి, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్లు ఎడ్మసత్యం, నర్సింహాగౌడ్, వెల్దండ బీఆర్ఎస్ నాయకులు



ఉప్పునుంతలలో..



లింగాలలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తిమ్మాజిపేటలో..



ఆమనగల్లులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు



కడ్తాల్ : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కొల్లాపూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

## ప్రజలకు అందుబాటులో ఉందాం

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్



మాట్లాడుతున్న చైర్మన్లు సత్యం, విజయ్

కల్వకుర్తి, డిసెంబర్ 6: రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ చైర్మన్ విజయ్‌గౌడ్ అన్నారు. కల్వకుర్తి మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుధవారం కల్వకుర్తిలోని వైఆర్‌ఆర్ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. అతిథులుగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు విజయ్‌గౌడ్, వైస్ ఎంపీపీ గోవర్ధన్ హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్‌యాదవ్ గెలుపుకోసం కృషి చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఓటమి గురించి కార్యకర్తలు కుంగిపోవద్దని సూచించారు. అహంకారంతో కాంగ్రెస్ శ్రేణులు దాడులకు తెగబడితే తిరగబడతామని వైస్ ఎంపీపీ గోవర్ధన్ హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగయ్య, పార్టీ నాయకులు యాదగిరిరెడ్డి, బాలయ్య, రుక్నోద్దీన్, ఎస్సీసెల్ నేత శేఖర్, కౌన్సిలర్ సైదులు గౌడ్, బోజిరెడ్డి, మూర్తి, శేఖర్, లక్ష్మయ్య, మల్లేశ్, శ్రీనివాసులు, శ్రీధర్, కిరణ్ పాల్గొన్నారు.

## చారకొండలో చోరీ

- 4తులాల బంగారం, 45తులాల వెండి, నగదు అపహరణ

చారకొండ, డిసెంబర్ 6: మండల కేంద్రంలోని ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. ఎస్సై రవి కథనం ప్రకారం.. చారకొండకు చెందిన కొప్పుల బాల్‌నారయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 4న సాయంత్రం శ్రీశైలం వెళ్లారు. తిరిగి 5న రాత్రి ఇంటికి వచ్చే సరికి ఇంటితాళం పగుల గొట్టి ఉన్నది. ఇంట్లోకి వెళ్లి చూడగా, వస్తువులు చిందరవందరగా ఉన్నాయి. సెల్ఫులో దాచిపెట్టిన రెండు చైన్లు(ఒక తులం), నల్లపూసలు 2తులాలు, రింగులు, గుండ్లు, చెవులకమ్మలు కలిపి నాలుగు తులాల బంగారం, 45 తులాల వెండి కడియాలు, కాళ్ల పట్టీలు, కొంతనగదు అపహరించారు. ఈ ఘటనపై బాల్‌నారయ్య పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదుచేశారు. ఈ మేరకు ఎస్సై, తన సిబ్బందితో కలిసి ఇంటిని పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



బల్మూరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



బిజినేపల్లి: పాలెంలో అంబేద్కర్ విగ్రహాకి నివాళులర్పిస్తున్న నాయకులు